


● చెరువు ఆంజనేయ శాస్త్రి

ఆఫీసు టైం అయిపోగానే వురుకులు పరుగులతో వచ్చి బస్సెక్కుతాడు వినోద్. ఒక్కొక్క రోజు ఒక్కో వస్తువు ఆఫీసు టేబులుమీద మరిచిపోతాడు. బస్సెక్కేప్పుడు బాల్ పాయింట్ పెన్ (ఆఫీసు సప్లయ్ కనుక) రోజుకొకటి పారేస్తాడు. ఎందుకంత పరుగంటే అ బస్సులోనే పక్కింటమ్మాయి, అందాల సుందరి, హార్టు మార్పిడీలు చేసుకున్న మంజు తన ఆఫీసు నుండి వస్తుంది. ఆ బస్సే బృందావనంగా, కాశ్మీర్‌గా వారిరు వురు చూపులతో అనేక పాటలు లోపల్లోపల పాడుకోవడం, రేపటి ప్రోగ్రాం తాలూకు లవ్ లెటర్స్ మార్పిడి, కాళ్ళుతొక్కుకోటాలు, పైన ఇనుప కడ్డీ పట్టుకుని చేతులు మీటుకోవడాల్లాంటి ప్రేమ చర్యలన్నీ చేసుకుంటుంటారు.

మంజు పుట్టిన రోజు వస్తోందని నెల మొదట్లో జీతం రాగానే పర్సు కొట్టేశారని ఇంట్లో అబద్ధం ఆడి వినోద్ విచారంతో భోజనం మానేయడం, అందరూ వూరడించడం, దొంగతనాలమీద, ఆ టెక్నిక్‌మీద చర్చలు చేయడం, ఆ విషయం వినోద్ తల్లితో కాలక్షేపాని కొచ్చిన మంజు తల్లి విని ఆమె కూడా ఓదార్చడం జరిగాయి. అంతేకాక ఆవిడ మంజుకి పెళ్ళి సంబంధాలు చూస్తున్నట్టు ఒక బాంబువేసి మరీ పోవడం జరిగింది. కాని, పక్క పక్క ఇళ్ళల్లో వుంటున్నా మంజూ, వినోద్‌లు నోరు తెరవడానికి వీల్లేదు. కారణం- మంజు తండ్రి నక్సలైట్లను పట్టే పోలీసాఫీసరు. చండశాసనుడు.

మంజు పుట్టిన రోజు రానే వచ్చింది. మంజు ఆఫీసు నుంచి పర్మిషన్ తీసుకుని మధ్యాహ్నమే వస్తానని, వినోద్‌ను రమ్మని ఆఫీసు పేరుతో సినిమా గ్రటా చూసి కొంపకు చేరచ్చని చెప్పింది. వినోద్ కొత్త చీరె వగైరా కొని తను ఆఫీసుకు పూర్తిగా లీవుపెట్టి పది గంటల నుంచే బస్‌స్టాప్‌లో ఒంటిగంట కోసం నుంచున్నాడు. బస్సొచ్చింది. అందులో మంజు కనిపించింది. ప్రాణం లేచొచ్చింది. కోటి రూపాయిల స్మగుల్డు సామాను కొంపకు చేరినట్లుంది. లేడీస్ సీట్లలో మంజు కూచుని వుంది. బస్సు రష్‌గా వుంది. [illegible] నుంచున్నారు జనం.

చీరె, పూలు, స్వీటు పాకెట్లు ఆమె కందించి "ఉంచండి, ప్లీజ్" అని ఆమె ఒళ్ళో పెట్టాడు.

"ఎవ్రడా నువ్వు? ఆడపిల్ల ఒళ్ళో నీ సామాను పెడతావా ఫూల్" అని ఒక భుజంగరావు అరిచాడు వెనుక సీట్లోంచి.

"ఫూల్ ఎవరు నువ్వు- నేనేం నీ సర్వెంట్ ననుకున్నావా-" అని తిట్టింది మంజు.

వినోద్‌కు మతి పోయింది, తన ప్రియురాలు ఇంత నీచంగా తిరస్కరించిందేమా అని. బస్సులో జనం కామెంట్స్ మొదలెట్టారు. ఎర్రబడ్డ మొహంతో నెక్స్టు స్టాపింగులో దిగేసే ప్రయత్నంలో వున్నాడు వినోద్.

"అంకుల్! నేను వాణ్ణి పోలీసు స్టేషన్‌కు లాక్కెళ్ళి మా ఫాదర్‌కు అప్పచెప్పి వస్తాను, మీరు పదండి" అని భుజంగరావుకు చెప్పి వినోద్ కాలరు పట్టుకుని కిందికి లాగింది మంజు. స్త్రీలు ముందుకొస్తున్నారని బస్సులో స్త్రీజనం పొంగిపోయారు.

వినోద్‌కు అంతా అయోమయంగా వుంది.

బస్సు దిగంగానే వినోద్ చేతికి ఒక ముద్దుపెట్టి "వెరీ సారీ- కాదు- వెరీ హాపీ వినోద్! మా అంకుల్ బస్సులో వున్నాడని అలా చేశాను" అని ఆటో పిలిచి "మెరీనా బీచ్" అన్నది మంజు. ప్రేమ ప్రళయమై ప్రేమామృతమవుతుందని వినోద్‌కి తెలిసింది. ●


తెలుగు సాహిత్యానికేవన్నె తెచ్చిన

కళాప్రపూర్ణ

శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారి రచనలు

నాలుగు రంగుల గెటప్‌తో 1/8 క్రౌన్ సైజులో వెలువడినవి

చారిత్రిక నవలలు:

| | | |
|---|---|---|
| అహల్యాబాయి | రు. | 17-00 |
| హేమలత | | 14-00 |
| సువర్ణగుప్తుడు | | 5-00 |
| కర్పూర మంజరి | | 25-00 |
| " 1 Part | | |
| " 2 Part | | 35-00 |

సాంఘిక నవల:

| | | |
|---|---|---|
| రామచంద్ర విజయం | రు. | 16-00 |
| వినోదములు 2 భాగములతో ప్రహసనములు | | 14-00 |

త్వరలో 'చిలకమర్తి' వారి పూర్తి సాహిత్యము మా సంస్థ ద్వారా వెలువడగలదు.

ఏ రెండు పుస్తకాలు కొన్నా పోస్టేజి ఫ్రీ!! అడ్వాన్స్ లేని ఆర్డర్లు అంగీకరించబడవు.

కొత్తదనం కోరే పాఠకులకు

నవ్యతతో పాటు నాణ్యతగల నవలలు

నవభావాల రచయిత

శ్రీ రావులపాటి సీతారాంరావు

రచనలు

| | | |
|---|---|---|
| బ్రతుకు బొంగరం | రు. | 25-00 |
| ఊరు మారిపోయింది | | 11-00 |

(బ్రతుకు బొంగరం నవల ఆంధ్రప్రభ ఉగాది నవలల పోటీలో బహుమతి పొందిన నవల)

నేడే అడ్వాన్స్‌తో పాటు మీ ఆర్డర్ పంపండి.

వాహిని పబ్లిషింగ్ హౌస్ గవర్నర్ పేట, విజయవాడ — 520 002

ఫోన్ నెం: 73686

VTS/V/87